ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అధికారులతో ప్రత్యేక సమావేశం

కలెక్టరేట్, అక్టోబర్ 16: జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన కలెక్టరేట్ మినీ సమావేశ హాల్‌లో ఖరీఫ్ సీజన్ 2024 వరి ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనాతో, పీఏసీఎస్ ద్వారా 194, ఐకేపీ ద్వారా 44, డీసీఎంఎస్ ద్వారా 8, మెప్మా ద్వారా 4 మొత్తం 250 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వివరించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో సన్న రకం, రైతుల సంఖ్య, పంట దిగుబడి, వాటిని ఏ రైస్ మిల్లులకు పంపుతారు వివరాలను కొనుగోలు కేంద్రాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం.. సన్న రకాల ధాన్యాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జి వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలన్నారు. రైతులకు ముందస్తుగా ప్రణాళిక ప్రకారం.. టోకెన్లు అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్, డీఆర్డీఏ పీడీ శేషాద్రి, పౌరసరఫరాల అధికారి వసంత లక్ష్మి, డీఎం సివిల్ సప్లై రజిత, డీసీవో రామకృష్ణ, ఇన్‌చార్జి అగ్రికల్చర్ ఆఫీసర్ రామారావు, అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతో పాటు.. మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఇల్లంతకుంట, అక్టోబర్ 16 : విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. బుధవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను వసతులు, విద్యా బోధన తీరుపై అడిగి తెలుసుకున్నామన్నారు. ఉన్నత పాఠశాలలో కొత్తగా 6 తరగతి గదుల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఎంపీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాజు, ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ్, వెంకటేశ్వర స్వామి ఉన్నారు.

కలెక్టరేట్ : మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 16 : సిరిసిల్ల పట్టణంలోని 18వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వార్డులో ప్రజల అవసరాల మేరకు స్థానిక కౌన్సిలర్ గడ్డం చందన ప్రతిపాదనలతో రూ. 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పట్టణాభివృద్ధిలో భాగంగా అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం ఎమ్మెల్యే కేటీఆర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ రామానుజం, సెస్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

వీర్నపల్లి, అక్టోబర్16: మండలంలోని బంజేరుకు చెందిన గుగులోత్ సుభాష్ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. రూ.10 వేల ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. బొజ్జ కనుకరాజు, శ్రీనివాస్, లణ్, చంద్రమౌళి, జనార్దన్, తిరుపతి, శ్రీనివాస్ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా గొరిట్యాల భగవాన్‌దాసు S/o. బాలయ్య R/o. పోచమ్మవాడ, రాజన్న సిరిసిల్ల టౌన్ & జిల్లా గారు రాజన్న సిరిసిల్ల టౌన్‌లోని శాంతినగర్‌లో సర్వేనెం.66/B, ప్లాటు నెం. 1/D, భాగము విస్తీర్ణం: 126.78 చ.గ.లలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిని మందాటి దీపు W/o. రవి, R/o. దూమాల మం॥ ఎల్లారెడ్డిపేట, రాజన్న సిరిసిల్ల జిల్లా గారి నుండి కొనుగోలు చేయుటకు లోను నిమిత్తము "LIC HOUSING FINANCE LTD" కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ మందాటి దీపు గారు ఇట్టి ఇంటిని వేముల పుష్పలీల, W/o. శ్రీనివాస్ R/o. రాజన్న సిరిసిల్ల గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.4290/2024 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటుకు సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.11482/2018 గలది పోయినదని మందాటి దీపు గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటు పై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (15) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో LIC HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రాసీడుకాగలరు.

సం/- ఇట్లు: **సాన చంద్రమోహన్**
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303,
శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★**మ్యారేజ్ బ్యూరో నందు పని చేయుటకు** అమ్మాయి కావాలి. చదువుతో నిమిత్తం లేకుండా మంచి వాక్చాతుర్యం గల నమ్మకంతో పర్మినెంట్‌గా పనిచేసే అమ్మాయి కావలెను. సంప్ర॥ సెల్: 8341220970
NTK-335282

CHANGE OF NAME

★**I, Vadlamani Girija** R/o. 1-5-50/1, Jagtial, T.G. Have changed my name as **VADLAMANI GIRIJA ANNAPURNA W/o. SATYANARAYANA MURTHY.**
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రైతులకు అండగా ఉండడమే లక్ష్యం

ఏఎంసీ చైర్మన్ ఎల్లేశ్ యాదవ్

బోయినపల్లి, అక్టోబర్ 16 : రైతులకు అండగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యమని బోయినపల్లి ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్ అన్నారు. బుధవారం బోయినపల్లి ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ ఎల్లేశ్ ఆధ్వర్యంలో పాలక వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు వెన్ను దన్నుగా ఉండి చక్కని సేవలు అందించాలని పాలకవర్గాన్ని కోరారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. ఏఎంసీ కార్యాలయ అభివృద్ధి పనులకు, మెయింటనెన్స్ కింద రూ. పది లక్షలు వివిధ పనులకు వ్యయం చేసేందుకు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎండీ బాబు, గుడి రాజశేఖర్‌రెడ్డి, బాలగోని వెంకటేశ్, మెరుపుల మహేశ్, గంగిపల్లి లచ్చయ్య, నీరటి ప్రదీప్‌కుమార్, అద్దంకి రమేశ్, రోమాల అజయ్, మార్కెట్ సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ ఎల్లేశ్‌యాదవ్

రథంపై స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

కనుల పండువలా వెంకన్న బ్రహ్మోత్సవాలు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ : లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువలా జరుగుతున్నాయి. బుధవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సహిత గోవిందుడు పొన్న రథంపై పురవీధుల్లో విహరించగా, భక్తుల కోలాటాలు, గోవింద నామస్మరణలతో జిల్లా కేంద్ర భక్తిభావంతో ఉప్పొంగింది. ఆలయం నుంచి ప్రారంభమైన పొన్న రథం సేవలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే గురువారం లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి రథోత్సవం నిర్వహించనున్నారు. రథోత్సవం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

సిరిసిల్ల టౌన్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు రవిగౌడ్

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 16 : స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకుండా విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు చదువుకు దూరం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రావస్థను వీడి పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. లేకుంటే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపడుతామన్నారు. ఈ సమావేశంలో మట్టే శ్రీనివాస్, కోడం వెంకటేశ్, నారోజు వెంకటేశ్, అనీల్‌గౌడ్, సాయి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో..

ముస్తాబాద్, అక్టోబర్ 16 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిపులను విడుదల చేసి వారి చదువులకు ఇబ్బందులు కల్గు కుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

కలెక్టరేట్, అక్టోబర్ 16 : రాష్ట్రంలో ఆరేండ్ల నుంచి 8వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ప్రభుత్వాని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాజన్నసిరిసిల్ల కమిటీ డిమాండ్ చేస్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్లలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ప్రశాంత్ మాట్లాడారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్, నాయకులు సాత్విక్, రాహుల్, సాయి భరత్, శివ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే సీసీ కెమెరాల ఏర్పాటు

ఇల్లంతకుంట, అక్టోబర్ 16 : నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని సీఐ మొగిలి, ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని సిరికొండ గ్రామంలో మీ కోసం ప్రోగ్రామంలో భాగంగా నూతనంగా ప్రధాన కూడళ్లలో 4 సీసీ కెమెరాలను ప్రారంభించారు. సీసీ కెమెరాలు లేని గ్రామాల్లో దాతలు సహకరించి వెంటనే ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామ వీఏవో హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక అండగా బీమా

చెక్కును అందజేస్తున్న రవీందర్‌రావు

గంభీరావుపేట, అక్టోబర్ 16 : కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకులో ఖాతాదారులైన బాధిత కుటుంబాలకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి పథకం ద్వారా అందిస్తున్న బీమా డబ్బులు ఆర్థిక అండగా నిలుస్తున్నాయని కేడీసీసీబీ, నాప్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మండలంలోని జగదాంబ తండాకు చెందిన మూడ్ సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా. వారి కుటుంబానికి మంజూరైన రూ. 2 లక్షల బీమా చెక్కును బుధవారం కార్యాలయంలో రవీందర్‌రావు అందజేశారు. ఈ పథకం ద్వారా బ్యాంకు ఖాతాదారులు ఏడాదికి రూ. 435 చెల్లించినట్లయితే రెండు లక్షల బీమా వస్తుందని కొండూరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రామాంజగౌడ్, డైరెక్టర్లు కృష్ణారెడ్డి, ఎల్లవ్వ, దేవరెడ్డి, బీమ్లా, రాజిరెడ్డి, మురళి, నర్సయ్య ఉన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు

- అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్
- ఆవునూర్, గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ముస్తాబాద్ అక్టోబర్ 16 : రైతులు దళారులను ఆశ్రయించొద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ రైతులను సూచించారు. మండల కేంద్రంలోని ఆవునూరు గ్రామంలో పోతుగల్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు గూడెం గ్రామంలో ఐకేపీ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపురావు జిల్లా అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణకు 258 సెంటర్లలో ఏర్పాటు చేస్తున్నట్లు, తొలి కేంద్రాన్ని ఆవునూరు గ్రామంలో పోతుగల్ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించడం సంతోషకరమన్నారు. జిల్లాలో 70 లక్షల గన్ని సంచులకు గాను 30 లక్షల గన్నీ సంచులు అందుబాటులో ఉన్నాయని ప్రతి సెంటర్లో ఐదు వేల గన్నీ సంచులు ఇప్పటికే పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీసీవో వసంత లక్ష్మి, డీఎం రజిత, డీ సీవో రామకృష్ణ, ఎమ్మార్వో సురేశ్, ఎంపీడీవో రాజేందర్ సహకార సంఘం చైర్మన్ బాబు రావు, మాజీ జడ్పీటీసీ నర్సయ్య నాయకులు రవి, వేణు, మల్లారెడ్డి, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఖీమ్యానాయక్

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి

ఎల్లారెడ్డిపేట : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ సూచించారు. బుధవారం వెంకటాపూర్‌లో ఏఎంసీ చైర్మన్ సాబిరా బేగంతో కలిసి వెంకటాపూర్, పదిరలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శేషాద్రి, ఏడీఆర్డీవో శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, సివిల్‌సప్లై అధికారి వసంత లక్ష్మి, రజిత, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ సత్తయ్య ఉన్నారు.

మల్కాపూర్‌లో ఒకరి ఆత్మహత్య

బోయినపల్లి, అక్టోబర్ 16: మల్కాపూర్ గ్రామానికి చెందిన బోడ నర్సయ్య (50) తనకు సంతానం కలుగ లేదని మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ పృథ్వీదర్‌గౌడ్ తెలిపారు. మల్కాపూర్‌కు చెందిన నర్సయ్యకు 18 ఏండ్ల క్రితం వివాహం కాగా, సంతానం కలగలేదు. ఈ నేపథ్యంలో ఆయన భార్య దసరాకు పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో ఈ నెల 15న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా, గమనించిన అన్న కొడుకు రాకేశ్ చూసి చికిత్స కోసం దవాఖానకు తీసుకెళ్లగా 16న చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎగువ మానేరులో పడి ..

గంభీరావుపేట, అక్టోబర్ 16 : కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఇసాయిపేటకు చెందిన గుడ్లపల్లి ప్రకాశ్ అప్పుల బాధతో నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్‌లో దూకి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంభ సభ్యుల వివరాల ప్రకారం.. ప్రకాశ్ కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోశించేవాడని, భార్య అనారోగ్య ఖర్చులతో పాటు గతేడాది తన కూతురు వివాహానికి చేసిన అప్పులు తీర్చడంపై ఆందోళన చెందేవాడన్నారు. అప్పుల బాధ భరించలేక నర్మాల ఎగువ మానేరులో దూకి ఆత్యహత్య చేసుకున్నాడన్నారు. భార్య నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చర్యలు

చందుర్తి, అక్టోబర్16 : రోడ్లపై ధాన్యం ఆరోబోస్తే చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో చందుర్తి నుంచి గోవిందారం వెళ్లే రోడ్డులో ధాన్యం ఆరబెట్టే రైతులకు తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి రోడ్లపై ధాన్యం ఆరబెట్టొద్దని అవగాహన కల్పించారు.

ధాన్యం ఆరబెట్టడానికి స్థల పరిశీలన

చందుర్తి,అక్టోబర్ 16: మండల కేంద్రంలో ధాన్యం ఆరబెట్టడానికి బుధవారం అధికారులు స్థల పరిశీలన చేశారు. మండల కేంద్రంలో రైతుల పండించిన వరి ధాన్యం ఆరబెట్టడానికి స్థలం లేకపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా, స్పందించిన తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ వెంకటేశ్వర్లు మోత్కురావు పేట రహదారికి వెళ్లే రిజర్వాయర్ పక్కన ఖాళీ స్థలాన్ని కేటాయించారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాస్

రుద్రంగిలో విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

నియామకం పత్రం తీసుకుంటున్న గడప వేణు

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

రుద్రంగి, అక్టోబర్ 16: డీఎస్సీ 2024లో ఉద్యోగాలు సాధించిన నూతన ప్రభుత్వ ఉపాధ్యాయులు బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో మండల విద్యాధికారి ఎన్ రామకృష్ణ, కాంపెక్స్ ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో విధుల్లో చేరారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో మండలంలో ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు, 10 మంది సెకండ్ గ్రేట్ టీచర్స్‌కు ఖాళీల ఆధారంగా పోస్టులను గుర్తించగా, బుధవారం నియామక పత్రాలను అధికారులకు అందించి విధుల్లో చేరారు. కాగా, వారికి తోటి ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

చదువుకున్న బడిలోనే ఉపాధ్యాయుడిగా నియమాకం..

మండలకేంద్రలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదివిన గడప వేణు అనే యువకుడు డీఎస్సీ 2024లో ఉద్యోగం సాధించి, బుధవారం చదువుకున్న బడిలోనే ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరారు. సొంత గ్రామంలో చదువుకున్న పాఠశాలలో ఉపాధ్యాయుడిగా నియామకం కావడంతో గ్రామస్తులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

గంభీరావుపేట, అక్టోబర్ 16 : మండలంలో ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరారని మండల విద్యాధికారి సంటి గంగారాం తెలిపారు. మండలానికి 16 మంది ఉపాధ్యాయులను కేటాయించారని ఎంఈవో తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలల వారీగా కేటాయించిగా తమ నియామకపత్రాలను స్వీకరించారు.

గౌడ సంఘం నూతన కార్యవర్గం

కోనరావుపేట, అక్టోబర్ 16: మండలంలోని నిజామాబాద్ గ్రామంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాలకుర్తి శ్రీనివాస్, ఉపాధ్యాక్షుడిగా మెరుగు నందయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా విక్కుర్తి లక్ష్మీరాజం, కోశాధికారిగా జవ్వాజి నారాయణ, కార్యదర్శిగా ముప్పుం రాజయ్య, ముఖ్య సలహాదారులుగా పాలకుర్తి పర్శరాములు, టీ మధుగౌడ్, నేన్నెర్ల రాజేష్‌గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్, లక్ష్మీరాజం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

వేములవాడ రూరల్, అక్టోబర్ 16: ఆర్డీవో కార్యాలయంలో బుధవారం వేములవాడ అసెంబ్లీ నియోకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాబోయే శాసనమండలి పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. 01-11-2024 నాటికి డిగ్రీ చదివి 3 ఏండ్లు పూర్తి కాబడిన వారు ఫామ్ 18, ఉపాధ్యాయులు ఫామ్ 19తో ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నిత్యానందరావు, నరేందర్, కృష్ణ, రామస్వామిగౌడ్, తహసీల్దార్ మహేశ్, నయబ్ తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

కారుతో ఢీ కొట్టినందుకు కేసు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 16 : అజాగ్రత్తగా కారు డ్రైవింగ్ చేస్తూ ఓ వ్యక్తిని ఢీ కొట్టినందుకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ బుధవారం తెలిపారు. బండలింగంపల్లికి చెందిన కొత్తపల్లి బాబు మంగళవారం తన బైక్‌పై కొత్తపల్లి వెంకటేశ్‌ను కూర్చోబెట్టుకొని సిరిసిల్ల నుంచి ఇంటికి వెళ్తున్నాడు. వెంకటాపూర్‌కు చేరుకోగానే సైదాపూర్ మండల కేంద్రానికి చెందిన దొనికెన రాజేశం కారును వేగంగా నడుపుతూ సిరిసిల్ల వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న కొత్తపల్లి బాబు బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో బాబు కుడి కాలు విరిగి, అతడి బైక్ వెన కూర్చున్న వెంకటేశ్‌కు గాయాలయ్యాయి. ఈ క్రమంలో బాబు భార్య అనసూర్య ఠాణాలో ఫిర్యాదు చేయగా, రాజేశంపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

నేటి నుంచి ఎస్జీఎఫ్ క్రీడాపోటీలు

తెలంగాణ చౌక్, అక్టోబర్ 16 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాపోటీలు నేటి నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఎస్జీఎఫ్ సెక్రటరీ నర్ర శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను మినీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను ప్రారంభించి, పరిశీలిస్తున్న హైదరాబాద్ జోనల్ హెడ్ ధారా సింగ్

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 16, (నమస్తే తెలంగాణ) : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు సిరిసిల్ల పట్టణంలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించింది. బుధవారం వెంకంపేట రోడ్డులోని ఓఅద్దె భవనంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని హైదరాబాద్ జోనల్ హెడ్ ధారా సింగ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ